# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 31 | వరంగల్ | గురువారం, 09 అక్టోబర్ 2025 | పేజీలు : 03




# విచారణ వాయిదా..!

- బీసీ రిజర్వేషన్ల సందిగ్ధం
- హైకోర్టు ప్రశ్నలకు సమాధానమివ్వని ఏజీ
- నామినేషన్ల స్టేకు నిరాకరణ

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ బ్యూరో :** బీసీ రిజర్వేషన్ పై ఉత్కంఠ కొనసాగుతోంది. బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టు తీర్పును గురువారానికి వాయిదా వేసింది. మధ్యాహ్నం 2.15గంటలకు విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది. బీసీ రిజర్వేషన్లపై మొత్తం 28 ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలయ్యాయి. అన్ని పిటిషన్లను కలిపి హైకోర్టు.. బుధవారం మధ్యాహ్నం లంచ్ బ్రేక్ తర్వాత విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరపున అభిషేక్ సింఘ్వీ తన వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు పలు ప్రశ్నలు వేసింది. గవర్నర్ దగ్గర బిల్లు ఎప్పటినుంచి పెండింగ్‌లో ఉంది?, ట్రిపుల్ టెస్టు విధానం అమలు చేశారా?, బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ ఎలా నిర్వహించారు?, కమిషన్ రిపోర్ట్ పబ్లికేషన్ చేశారా?, ప్రజల అభ్యంతరాలను స్వీకరించారా.. అంటూ హైకోర్టు ప్రశ్నించింది. షెడ్యూల్ నోటిఫై అయిందా అని ఏజీని ప్రశ్నించించింది. వాదనలు ఇంకా వినిపించాల్సి ఉన్నందున విచారణ గురువారం వాయిదా వేయాలని ఏజీ కోరింది. ఇదిలాఉండగా, నామినేషన్లు వేయకుండా స్టే ఇవ్వాలని పిటిషనర్లు కోరారు. అయితే స్టే ఇచ్చేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది.




# 22న అయ్యప్పస్వామిని దర్శించుకోనున్న రాష్ట్రపతి

**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తులా పూజ దర్శనం చివరి రోజు అక్టోబర్ 22న శబరిమల అయ్యప్ప ఆలయాన్ని సందర్శిస్తారని కేరళ మంత్రి వి.ఎన్. వాసవన్ తెలిపారు. రాష్ట్రపతి 22న సాయంత్రం శబరిమల అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించనున్నారు. అనంతరం ఆమె తిరువనంతపురం వెళ్ళనున్నారు. రాష్ట్రపతి పర్యటన షెడ్యూల్ ఖరారు అయిందని, రాష్ట్రపతిని స్వాగతించడానికి సన్నాహాలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు.



# రూ.26,27,977

- సోమన్న హుండీ ఆదాయం
- హుండీలో విదేశీ కరెన్సీ..



2 లో

## మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి

- వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్



3 లో



2 లో

## భూభారతి దరఖాస్తులు పరిష్కరించాలి

# భూభారతి దరఖాస్తులు పరిష్కరించాలి

■ కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**పాలకుర్తి వాణి, హనుమకొండ :** కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి నర్సంపేట ఆర్డీఓ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రెవిన్యూ డివిజన్లోని 6 మండలాల తహసిల్దార్, ఇతర సిబ్బందితో భూభారతి అమలుపై సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు ? ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి? ఎంత మందికి నోటీసులు ఇచ్చారు? క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా..? లేదా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణకు గురైనట్లయితే అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలించాలని వెంటనే నోటీసులు జారీ చేస్తూ క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ నిర్వహించాలన్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ.. వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో ఆర్డీఓ ఉమారాణి, తహశీల్దార్లు,రవిచంద్ర రెడ్డి, రాజేశ్వరరావు, రాజ్ కుమార్, అబిద్ అలీ, రమేష్, కృష్ణ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అభ్యర్థులకు విజయం సాధించాలి

■ శ్రీభక్త ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, అన్ని ఎంపీటీసీ, జెడ్పిటిసి, సర్పంచ్, స్థానాలను విజయం సాధించాలని, ఆ స్వామివారి ఆశీర్వాదాలు ఉండాలని,మొక్కులు చెల్లించారు. ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్,కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గంజి ప్రసాద్ రెడ్డి, మంగళ పెల్లి రామచంద్రయ్య, సీనియర్ నాయకులు వెంగళరావు, సునీల్ రెడ్డి, పసునూరి మధుసూదన్, వనం మోహన్, దేశ గాని నాగరాజ్, అందె యాకయ్య, ధర్మారపు బిక్షపతి, రాజేష్ నాయక్, యాకేష్ యాదవ్, వెంకట్రావు వెంకట్రాము, శ్రీనివాస్ ఉప్పలయ్య రవీందర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# విజిలెన్స్ ఆధ్వర్యంలో ముమ్మర తనిఖీలు

**పాలకుర్తి వాణి, స్టేషన్ఘన్‌పూర్ :** విద్యుత్ చౌర్యం, మోం డిబకాయిలా మీద నిఘా పెట్టారు. బుధవారం నుండి ఘనపూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో విద్యుత్ శాఖ విజిలెన్స్ సిబ్బంది ఆధ్వర్యంలో టౌన్ ఏఈ పి.శంకర్ సమక్షంలో విద్యుత్ చౌర్యం, పేరుక పోయిన విద్యుత్ బకాయిలు తదితర అంశాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారు.

# ప్రధాన మంత్రి ధన్‌ధాన్య కృషి యోజన

**పాలకుర్తి వాణి, జనగామ ప్రతినిధి :** కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ, నీతి ఆయోగ్ వారి ఆధ్వర్యంలో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన కు తెలంగాణ రాష్ట్రం నుండి జనగామ జిల్లా ఎంపిక అయిన సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈ వీసీ కి హాజరయ్యారు. ఈ వీసీ లో కేంద్ర వ్యవసాయ,రైతు సంక్షేమ శాఖ కార్యదర్శి దేవేష్ చతుర్వేది 'ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన' లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా వ్యవసాయ ఉత్పాదకత ను పెంచడం, పంట వైవిధ్యీకరణ, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను అవలంభించడం, నీటి పారుదల సౌకర్యాలను మెరుగుపరచడం, దీర్ఘ కాలిక, స్వల్పకాలిక రుణ లభ్యతను సులభతరం చేయడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న వ్యవసాయ అనుబంధ శాఖల కార్యక్రమాలన్నీ సమన్వయంతో నిర్వహణ చేయవలసి ఉంటుందని.. అన్ని శాఖల సమన్వయం కొరకు చేయవలసిన యాక్షన్ ప్లాన్, విధివిధానాల గురించి వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వ్యవసాయ, మత్స్య, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులకు దిశ నిర్దేశం చేస్తూ PMDDKY కార్యక్రమానికి మన జిల్లా ఎంపికైనందున అధికారులందరూ సమన్వయంతో పనిచేసి త్వరలో యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని.. జిల్లాను కార్యక్రమ కార్యాచరణలో అగ్రగామిగా నిలపాలని సూచించారు.ఈ వీసీ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, డి ఆర్డీ ఓ, మత్స్య శాఖ అధికారి, డి సి ఓ తదితరులు పాల్గొన్నారు.





# పంట చేనులో ప్రచారానికి శ్రీకారం..!




**పాలకుర్తి వాణి, జఫర్గఢ్:** స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతున్న నేపథ్యంలో రాజకీయ పార్టీ నేతలు ప్రచారానికి శ్రీకారం చుట్టారు. బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పంట చేనులో నుంచి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చేపట్టారు. అందులో భాగంగానే జఫర్ గడ్ మండలం కూనూర్ గ్రామం నరేంద్ర మోడీ సారథ్యంలోని బిజెపి పార్టీ రైతుల కోసం ప్రజల కోసం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను వివరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను గెలిపించాలి అని కూనూర్ గ్రామం లో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఇల్లందుల సారయ్య ప్రచారం నిర్వహించారు.



# శ్రీసోమేశ్వరుడి హుండీ ఆదాయం రూ.26,27,977



**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** జనగామ జిల్లా పాలకుర్తి లో ని శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.26,27,977 సమకూరినట్లు ఈఓ సల్వాది మోహన్ బాబు తెలిపారు. 2025 మార్చి 21 నుంచి 2025 అక్టోబర్ 08వరకు భక్తులు హుండీలో సమర్పించిన 201 రోజుల కానుకల ఆదాయాన్ని బుధవారం ఆలయం కళ్యాణ మండపంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ భువనగిరి ఇన్స్పెక్టర్ ఎస్ నిఖిల్ పర్యవేక్షణలో లెక్కించారు. అమెరికా కరెన్సీ నోట్లు 32 (317 డాలర్లు), ఉగాండా 1(5000 సీలింగ్స్ ), ఇంగ్లాండ్ 1(5 పౌండ్స్), కొరియా ఓన్ 1(1000), యూరోపియన్ 1(10) యూరోలు వచ్చినట్లు ఈఓ తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ సూపరిటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ముంజ రాములు, ఆలయ ప్రధాన అర్చకుడు దేవగిరి లక్ష్మన్న, ఆలయ సిబ్బంది, శ్రీసోమేశ్వర,రాజరాజేశ్వరి సేవా ట్రస్ట్ సభ్యులు, తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పిఆర్టియూ మండల కార్యదర్శి ఎన్నిక

**పాలకుర్తి వాణి, పెద్ద వంగర :** పిఆర్టియూ మండల సర్వసభ్య సమావేశం బుధవారం మండలంలోని కిస్టు తండా ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మండల అధ్యక్షులు గంగిశెట్టి రమేష్ కుమార్ అధ్యక్షతన వహించగా.. కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శిగా పోచంపల్లి పాఠశాల ఉపాధ్యాయులు మహమ్మద్ యాకూబ్ పాషాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు మిర్యాల సతీష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చాగాల్ల ముడి శ్రీధర్ ఎన్నికల పరిశీలకులుగా నెల్లికుదురు మండల ప్రధాన కార్యదర్శి గొట్టి ముక్కుల శ్రీనివాస్ రెడ్డి, బూసాని సోమయ్య పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు మిర్యాల సతీష్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సంక్షేమమే PRTU లక్ష్యంగా పని చేస్తుందన్నారు. అనంతరం మండల శాఖ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన వెల్లి సురేష్ వివిధ వేదికల్లో ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానాలు పొందిన ఉపాధ్యాయులను సన్మానించారు. బాధ్యులు శివరాత్రి అంజయ్య, జిల్లా బాధ్యులు మండల బాధ్యులు విద్యా సాగర్, బాలరాజు, ఉపాధ్యాయులు శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డి, వేణు మాధవ్, కవిరాజు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో స.హ చట్టం వారోత్సవాలు

- జిల్లాస్థాయి అధికారులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం
- అవగాహన ఉంటే చాలు.. సమాచారం ఇవ్వడం సులవు
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




**పాలకుర్తి వాణి, జనగామ ప్రతినిధి :** ప్రభుత్వ అధికారుల పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో రూపొందించిన సమాచార హక్కు ( ఆర్టిఐ ) చట్టం, 2005 పైన జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులందరు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. అక్టోబర్ 5 నుండి 12 వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయి లో నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగం గా బుధవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి లో అన్ని శాఖల అధికారులకు కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధ్యక్షతన ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ చట్టం ద్వారా పౌరులకు సాధికారత కలిగిందని అధికారులు ఎలా పనిచేస్తున్నారో తెలుసుకునే హక్కు పౌరులకు లభించిందన్నారు. ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకతను తీసుకురావడం, ప్రభుత్వ అధికారులు తమ చర్యలకు జవాబుదారీగా ఉండేలా చేసిన ఈ చట్టం పట్ల అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉన్నప్పుడే దరఖాస్తు దారుడు కోరిన సమాచారాన్ని సరైన విధంగా, నిర్ణీత గడువులో ఇవ్వగలుగుతారన్నారు. ఆర్టిఐ కి సంబందించిన దరఖాస్తు లని పరిష్కరించడం లో ఇప్పటివరకు అన్ని శాఖల అధికారులు బాగా పని చేయడం వల్ల జిల్లా ముందజలో ఉందన్నారు. ఇప్పటివరకు ఏ ఒక్క అప్లికేషన్ పెండింగ్ లో లేదని.. మున్ముందు కూడా ఇలాగే ఎప్పటికప్పుడు ఆర్టిఐ అప్లికేషన్ లను త్వరగా పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా, మండల స్థాయి అధికారులను కలెక్టర్ అభినందించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పౌర సమాచార అధికారి, సహాయ పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారులు ఈ చట్టం లో పొందుపరిచిన ప్రతి అంశం పైన అవగాహన ఉంటే ప్రతీ దరఖాస్తు కి సమాధానాన్ని ఇవ్వడం సులభమన్నారు. ఎప్పటికప్పుడు అధికారులు వారి క్రింది స్థాయి సిబ్బంది కి చట్టం మీద అవగాహన కలిగించే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ బెన్షలోమ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్టిఐ జిల్లా నోడల్ అధికారి సుహాసిని, ఆర్డీవో గోపీ రామ్, జెడ్పి సీఈవో మాధురి షా,కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్,అన్ని శాఖలకు సంబంధించిన జిల్లా స్థాయి అధికారులు వారి సిబ్బంది పాల్గొన్నారు.



# ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహారించాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్: పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల అధికారులు, సిబ్బంది మార్యాదపూర్వాకంగా వ్యవహారించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పాలకుర్తి పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా కమిషనర్ బుధవారం పాలకుర్తి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు ముందుగా పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చివరగా పోలీస్ కమిషనర్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. తనిఖీల్లో వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ నర్సయ్యా, పాలకుర్తి సిఐ జానకిరామ్ రెడ్డి, ఎస్.ఐలు పవన్ కుమార్, లింగారెడ్డి ఉన్నారు.

## మట్టిలో మాణిక్యాలు..

### మెడికల్ సీట్ సాధించిన శ్రావణి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** పాలకుర్తి మండలంలోని ప్రగతి విద్యానిలయంలో పదవ తరగతి వరకు విద్యనభ్యసించిన తీగారం గ్రామానికి చెందిన పోగు శ్రావణి ఎంబిబిఎస్ లో సీటు సాధించిందని ప్రిన్సిపాల్ వీరమనేని వెంకటేశ్వరరావు తెలియజేశారు. శ్రావణి మిగతా విద్యార్థులకు ప్రేరణగా నిలిచిందని, పాఠశాల స్థాయిలో అందించిన బేసిక్స్ ఆమె ఎదుగుదలకు ఉపయోగపడ్డాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆమెకు ఎంబిబిఎస్ సీటు రావడం పట్ల గ్రామస్తులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

### ఎంబిబిఎస్ లో గిరిజన ఆణిముత్యం



**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** పాలకుర్తి మండలంలోని పెద్ద తండా (కే) గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ లావుడ్య భాస్కర్ కూతురు లావుడ్య తులసి ఎంబీబీఎస్ సీటు సాధించింది. తులసి పాలకుర్తి లోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించింది.

### ఎంబిబిఎస్ సీటు సాధించిన కుశల



**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన పెనుగొండ కుశల ఇంటర్ లో 986 మార్కులు మొదటి పయత్నం లోనే సాధించి ఎంబిబిఎస్ నల్గొండ ప్రభుత్వకళాశాల లో సీటు సాధించి ఔరా అనిపించింది. పదవ తరగతి వరకు ఎస్వీఆర్ ఎస్వీ ఆర్ హన్మకొండలో విద్యను అభ్యసించి 9.8 పాయింట్స్ సాధించిన కుశల ఇంటర్ శ్రీ చైతన్య హైదరాబాద్ లో పూర్తి చేసి మొదటి ప్రయత్నంలోనే ఎంబిబిఎస్ ఎంబిబిఎస్ సీటు సాధించడం పట్ల తల్లిదండ్రులు, మిత్రులు, శ్రేయోభిలాషులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# అడ్లూరికి పొన్నం క్షమాపణ

- ముగిసిన మంత్రుల మధ్య వివాదం



**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** ఎట్టకేలకు తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మధ్య వివాదం ముగిసింది. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చొరవతో ఇద్దరి మధ్య వివాదానికి తెరపడింది. ఎట్టకేలకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణలు చెప్పారు. లక్ష్మణ్ బాధ పడిన దానికి నేను క్షమాపణలు కోరుతున్న. లక్ష్మణ్‌కు వ్యక్తిగతంగా క్షమాపణలు చెప్తున్న. కరీంనగర్‌లో మాదిగ సామాజిక వర్గంతో నేను కలిసి పెరిగాను.. అంటూ మంత్రి పొన్నం చెప్పుకొచ్చారు. ఇటీవల జరిగిన ఓ సమావేశంలో మంత్రి అడ్లూరిపై పొన్నం అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ రచ్చ చెలరేగిన విషయం తెలిసిందే. పొన్నం వ్యాఖ్యలను అడ్లూరి తీవ్రంగా ఖండించగా.. తాను ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని పొన్నం చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో పీసీసీ చీఫ్ రంగంలోకి దిగారు. అందులో భాగంగానే బుధవారం ఉదయం పీసీసీ చీఫ్ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సమావేశానికి మంత్రులు పొన్నం, అడ్లూరి మధ్య సయోధ్య కుదిరింది. మంత్రి అడ్లూరికి పొన్నం క్షమాపణలు చెప్పడంతో వివాదం ముగిసింది.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341